# యోనాతాను: అవసరతలో స్నేహితుడు

## (1 సమూ. 17–23; 2 సమూ. 1)

"స్నేహము" అనేది ఆంగ్ల భాషలోని బహు ప్రశస్తమైన పదాలలో ఒకటి. "స్నేహితుడు నీకు నీవు యిచ్చుకోగల బహుమానమని" రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్ అన్నాడు.[1] మేరీ మిట్ ఫోర్డ్, "నా ప్రతి దినపు ఆహారం కంటె నా స్నేహితునికొరకు దేవునికి ఎక్కువగా స్తుతి చెల్లిస్తాను – ఎందుకంటే, స్నేహమనేది హృదయపు ఆహారమైయుంది" అని అన్నాడు. స్నేహాన్ని తీసివేయడమంటే లోకానికి సూర్యుడు లేకుండ చేయడమేనని సిసిరో భావించాడు. స్నేహాన్ని గురించి సామెతల గ్రంథం ఎక్కువగా తెలుపుతోంది: "నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును" (17:17). "సహోదరునికంటెను ఎక్కువగా హత్తియుండు స్నేహితుడు కలడు" (1 సమూ. 18:24). "నీ స్నేహితునినైనను నీ తండ్రి స్నేహితునినైనను విడిచిపెట్టకుము" (1 సమూ. 27:10).

"స్నేహము" అనే మాటను నేను అన్నప్పుడు, నీవు ఎవరిని గూర్చి ఆలోచిస్తావ్? నీవు చాలా కాలంగా నీతో సన్నిహితంగా ఉన్న ఒకని గూర్చి నీవు ఆలోచింపవచ్చు. ఎవని దయ, అక్కర నీ జీవితానికి మలుపు తిరిగే పాయింటుగా చేసిందో అతడు నీ మనస్సుకు తట్టవచ్చు. నీ కుటుంబంలోని రక్త సంబంధి కంటె ఎక్కువైనవాడుగా వచ్చిన ఒకని గూర్చి నీవు ఆలోచింపవచ్చు. "స్నేహితుడు" అనే మాటను నేను వినగానే నేను నా భార్యను గూర్చి ఆలోచిస్తాను – జో – ఈ భూమిమీద నా వెరీ బెస్ట్ ఫ్రెండ్.[2] తరువాత నేను నా తల్లిదండ్రులు, నా సహోదరుడు, నా కుటుంబంలో యింకా యితరులను గూర్చి ఆలోచిస్తాను. స్నేహితులందరు కలిసి, అందరిని మించిన మహా గొప్ప స్నేహితునితో ఒక చోట, ఒక సమయంలో ఉండడం పరలోకంలో దొరికే ఆనందం లాంటిది.

దురదృష్టవశాత్తు, "స్నేహము" అనే మాట నేనన్నప్పుడు, కొందరు ఎవరిని గూర్చి ఆలోచింపరు.[3] ఒకవేళ అది నీ విషయంలో నిజమైతే, నీ కోసం నా హృదయం బాధ పడుతుంది. చదివే ప్రతివానికి ఈ పాఠం సహాయపడుతుందని నిరీక్షిస్తున్నా; స్నేహితుడే లేనట్టి భావం నీకు ఉన్నట్టయితే, నీకు ఉపయోగపడే మాట చెప్తాను.

ప్రశ్నను మార్చుతాను, "స్నేహము మరియు బైబిలు" అని నేను చెప్పినప్పుడు, నీవు ఎవరిని గూర్చి ఆలోచిస్తావు? నీవు దావీదు యోనాతానులను గూర్చి ఆలోచించవచ్చు. స్నేహాన్ని గూర్చి మన పిల్లలకు తరగతిలో, ఉదహరించడానికిగాను బైబిలు కథలనుండి తప్పనిసరిగా రాజైన సౌలు యొక్క కుమారునికిని, బేత్లెహేమీయుడైన గొర్రెల కాపరియైన యువకునికిని మధ్యనున్న స్నేహ బంధాన్ని ఎన్నుకుంటారు.

ఈ పాఠంలోను, తరువాత దానిలోను, ఉన్నట్టుండి ప్రసిద్ధుడై అటు తరువాత తరిమి పారద్రోలినవాడుగాను దావీదును చూస్తాం. ఈ పఠనంలో మనం చూసేదేమంటే,

ఈ లేఖన భాగం నిండి ఉన్న సువర్ణ పాశం: దావీదుపట్ల యోనాతాను ప్రేమ, నిజమైన స్నేహం యొక్క స్వభావాన్ని గూర్చి మనం నేర్చుకుంటాం.

## స్నేహ బంధము

## (1 సమూ. 17:55-18:3)

గొల్యాతుకు వ్యతిరేకంగా దావీదు విజయాన్ని మనం గుర్తు చేసికొంటే, 1 సమూ. 17 చివరి నాల్గు వచనాలలో ఈ పాఠం యొక్క పూర్వ చరిత్రను మనం కనుగొనవచ్చు. గొల్యాతునెదుర్కొనడానికి దావీదు సౌలును విడిచి వెళ్లుతుండగా, తన సైన్యాధిపతితో, "అబ్నేరూ, ఈ యౌవనుడు ఎవని కుమారుడు?" అని రాజు అడుగుతాడు (17:55). దావీదు విజయం తరువాత, సౌలు ఎదుటికి యువకుడైన గొర్రెల కాపరిని అబ్నేరు తోడుకొని వస్తాడు. తన చేతిలో గొల్యాతు శిరస్సును పట్టుకొని దావీదు నిలబడి ఉండగా, రాజు అతనిని యిలా ప్రశ్నించాడు, "–చిన్నవాడా, నీవెవని కుమారుడవు?" (17:58ఎ).[4] అందుకు దావీదు, "–నేను బేత్లెహేమీయుడైన యెష్షయి అను నీ దాసుని కుమారుడనని ప్రత్యుత్తరమిచ్చెను" (17:58బి). దావీదు ఎవడో సౌలు అడుగలేదు, కాని అతని తండ్రి ఎవడోయని సౌలు అడిగినట్టు గమనించు.[5] దావీదును తన యింట ఉంచుకొనేలా దావీదు యొక్క తండ్రి అనుమతి కోరడానికి సౌలు ఈ సమాచారాన్ని విచారించి యుండవచ్చు. "ఆ దినమున అతని తండ్రి ఇంటికి తిరిగి అతని వెళ్లనియ్యక సౌలు అతనిని చేర్చుకొనెను" (18:2).[6]

తన రాజనగరులో జీవించడానికి సౌలు దావీదును ఆహ్వానిస్తుండగా, రాజు ప్రక్కనే నిలిచి ఆ మాటలు వింటున్న ఒక యువకుడున్నాడు. అతని పేరు యోనాతాను[7] అతడు సౌలుకు జ్యేష్ఠకుమారుడును, సింహాసనానికి వారసుడు. ఇశ్రాయేలీయుల పక్షముగా శత్రువులను యుద్ధ భూమిలో ఓడించి ధైర్యవంతుడైన మిలిటరీ నాయకుడుగా రుజువు చేసికొని, రాజుకు కుడి భుజముగా నిలిచినవాడతడు.[8] ఇశ్రాయేలీయుల హృదయాల్లో అతడు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నాడు.[9]

దావీదు గొల్యాతును ఎదుర్కొనడం యోనాతాను చూచి, అటు తరువాత ఆ లోయకు పైగానున్న కొండమీద తన తండ్రి ముఖాన్ని అతడు చూచినప్పుడు – అరుదైనట్టిదియు రమ్యమైనట్టిదియునైన ఒక సంగతి సంభవించింది. "దావీదు సౌలుతో మాటలాడుట చాలించినప్పుడు యోనాతాను హృదయము దావీదు హృదయముతో కలిసిపోయెను; యోనాతాను దావీదును తనకు ప్రాణ స్నేహితునిగా భావించుకొని అతని ప్రేమించెను" (18:1). "కలసిపోవు" అని తర్జుమా చేయబడింది, హెబ్రీలో "ఒక దానితో చేర్చి కుట్టు" అనేది అక్షరార్థం. వెంటనే, వారి జీవితాలు పెనవేసుకున్నాయి, అంతకంటె మిన్నగ, వారి మధ్య ఒక ఒడంబడిక జరిగింది. "యోనాతాను దావీదుతో ఏకాత్మయై యున్నాడు" అని NIV అంటుంది. లోకమెరిగిన మహా మనోహరమైన స్నేహ బంధాలలో ఒకటి ఆ విధంగా ఏర్పడింది.

అది అనువుకాని బాంధవ్యం. మొదటిగా, వారి వయస్సులో కనీసం ఇరవై

సంవత్సరాల వ్యత్యాసమైనా ఉంటుంది. దావీదు జన్మించినప్పటికి యోనాతాను అనుభవముగల యుద్ధ శూరుడైయుంటాడు. రెండవది, సామాజిక అంతస్థుల్లో వ్యత్యాస ముంది. సింహాసనం కొరకు తదుపరి లైన్లో నిలిచినవాడు యోనాతాను, దావీదేమో బేత్లెహేమీయుడగు ఒక పేద కర్షకుని కుమారుడు. ఒకనికి దయగల హృదయమున్నప్పుడు బాహ్యమైన ఈ సంగతులు పట్టింపులోనికి రావనుకో. నేటి సమాజంలో, తరాల అంతరాలు, సమాజిక అంతరాలను మనం సృష్టించుతూ ఉంటాం. మన వయస్సులోని వారిని, మనలాటివారినే స్నేహానికి ఎన్నుకున్నట్లయితే, మనం ఎన్ని అపురూపమైన స్నేహాలను పోగొట్టుకుంటామో!

యోనాతాను దావీదులు ఒకరితో ఒకరు చేసికొన్న "బంధాన్ని" గుర్తించు. "దావీదు తనకు ప్రాణ స్నేహితునిగా భావించుకొని అతనిని ప్రేమించుచు యోనాతాను అతనితో నిబంధన చేసికొనెను" (18:3). నిబంధన అంటే రెండు పక్షముల మధ్య జరిగిన ఒడంబడిక.[10] ఈ నిబంధనను యోనాతాను ఆరంభించాడు, ఎందుకంటే దావీదుపై ఆ బాంధవ్యాన్ని గూర్చిన తలంపు అతనికి మొదట కలిగింది, దావీదు తక్కువవాడైనందున అతడు ఈలాటి సలహా నివ్వడం అసమంజసంగా ఉండేది.[11] ఏదియెలాగున్నా, ఈ పద స్వభావాన్నిబట్టి స్నేహ బంధం ఒక పక్షానికి సంబంధించింది కాక, దావీదు కూడా యోనాతానును ప్రేమించినట్టు సూచిస్తోంది.[12]

ఈ నిబంధన దేనితోకూడి ఉంది? పద్ధతి ప్రకారమైన గొప్ప విందు, అందులో ఒకరిది ఒకరికి యిచ్చి పుచ్చుకొనడం, రక్తాన్ని కలపడంవంటివి యిందులో కలిసి ఉన్నట్టు కొందరు చెప్పారు. (చిన్న పిల్లలకు సంబంధించిన ఉత్సవాల్లో పాల్గొన్నప్పుడు, ఒకరి బొటన వ్రేలును మరియొకరి బొటన వ్రేలితో ఒత్తి, నీవు నీ స్నేహితుడు "రక్త సంబంధులైన సహోదరులు" అంటారు) ఏదియెలాగున్నా, యిది ఎక్కువ భాగం ప్రమాణాలు చేసుకోడం అయ్యుండవచ్చు.[13] (యెహోవా నామమున[14]) నిరంతరం స్నేహితుడై ఉండేందుకిది జరిగి ఉండవచ్చు.

అది ఏ రూపంగా ఉన్నా నిబంధన బాధ్యతాయుతమైంది. నిజమైన స్నేహం ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటుంది. కష్టనష్టాలలో ఎప్పటికీ చెరగని స్నేహితులుగా ఉండడానికది తోడ్పడుతుంది. ఇంకా చెప్పాలంటే నిజమైన స్నేహంలో బాధ్యత ఎప్పటికప్పుడు నూతనంగా అనిపిస్తుంది. మనం దావీదు యోనాతానుల కథను పూర్తిగా చదివితే వారు ఒకరికొకరు తమ బంధాన్ని స్థిరపరచుకునేందుకు యత్నిస్తారు:

> ఈలాగున యెహోవా దావీదుయొక్క శత్రువులచేత దాని విచారించునట్లుగా యోనాతాను దావీదు సంతతివారిని బట్టి నిబంధన చేసెను. యోనాతాను దావీదును తన ప్రాణ స్నేహితునిగా ప్రేమించెను గనుక ఆ ప్రేమనుబట్టి దావీదుచేత మరల ప్రమాణము చేయించెను (1 సమూ. 20:16, 17).

> అప్పుడు సౌలు కుమారుడైన యోనాతాను లేచి, వనములోనున్న దావీదునొద్దకు వచ్చి … దేవునిబట్టి అతని బలపరచెను … వీరిద్దరు యెహోవా సన్నిధిని నిబంధన చేసికొనిన తరువాత … (1 సమూ. 23:16, 18).

సమూయేలు జాన్సన్, “ఒక మనుష్యుడు తన స్నేహబంధాలను ఎప్పటికప్పుడు బాగుచేసికొంటూ ఉండాలి” అని అన్నాడు. స్నేహాన్ని ఎన్నడు తేలికగా చూడవద్దు. అప్పుడప్పుడు స్నేహబంధాలను తిరిగి బలపరచుకొంటూ ఉండాలి. ఈ విషయం వ్యాపారపు భాగస్వాములలోగాని, భార్యభర్తల మధ్యనేగాని జరుగుతునే ఉండాలి. కొన్ని సంవత్సరాల క్రిందట, “ఆమెను తిరిగి క్రొత్తగా పెండ్లి చేసికొన్నట్టు ప్రతి ఒక్క భర్త తన భార్యకు విలువైన డైమండ్ నెక్లెస్” కొనాలని ఒక టెలివిజన్ వ్యాపారి కోరాడు. ఆ డైమండ్ ట్రింకెట్ అవసరం లేదుగాని, ఆమెపట్ల స్థిరమైన ప్రేమను కలిగి ఉండాలి.

## స్నేహము యొక్క స్వార్థ రాహిత్యము
## (1 సమూ. 18:4)

యోనాతాను దావీదుతో నిబంధన చేసిన తరువాత, “యోనాతాను తన దుప్పటిని తన కత్తిని తన విల్లును నడికట్టును తీసి దావీదున కిచ్చెను” (18:4). ఈలాటి ఆచారం యింతకుముందెన్నడు జరుగలేదు. దుప్పటి, నడికట్టు అనే రెండును యోనాతాను యొక్క రాజ లాంఛనపు దుస్తులలో భాగమైయున్నాయి. ఆయుధానికి కూడా ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఇశ్రాయేలు సైన్యంలో అలాటి ఖడ్గం ఏ కొద్ది మందికో ఉంటుంది.[15] విల్లు యోనాతాను యొక్క ట్రేడ్ మార్క్త్రైయుంది.[16] ఒకవేళ ఈ ఉత్సవం బహిరంగంగా జరిగినదై యుంటే, సౌలును తక్కినవారును ఆశ్చర్యపడియుండేవారంటే, సందేహముండదు.

యోనాతాను దావీదుకు వీటిని ఎందుకు యిచ్చాడు? అనే ఉద్దేశం వాటిలో యిమిడియుండవచ్చు. దావీదుకు ఈ వస్త్రాలు, ఆయుధాలు అవసరమైనట్టు యోనాతాను గుర్తించియుండవచ్చు. దావీదు తన తండ్రి యింటికి తిరిగి వెళ్లడు (1 సమూ. 18:2), గనుక అతని భుజాన బట్టలు మాత్రమే ఉండవచ్చు.[17] మరియు, ఈ ఉత్సవం దావీదు యోనాతానుల మధ్య జరిగిన నిబంధనను ముద్రించడంలో భాగమై యుండవచ్చు (1 సమూ. 18:3).[18]

ఏదియెలాగున్నా, బహుమానాలకు గాఢమైన ప్రాముఖ్యత ఉన్నట్టు నేను భావిస్తున్నాను. గొల్యాతుతో యుద్ధానికి తిరిగి వద్దాం. గొల్యాతుతో యుద్ధం చేయడానికి న్యాయమైన వ్యక్తి సౌలేనని ముందుగా మనం గుర్తించాం, కాని అతడు భీతుడైనందున వెళ్లలేదు. ఆ తరువాత న్యాయంగా వెళ్లవలసినవాడెవడు? యోనాతాను. గొల్యాతును యోనాతాను ఎందుకు ఎదుర్కొనలేదు? తన తండ్రియు, తక్కినవారు భీతులైనట్టు తానుకూడా భీతిల్లాడా? యోనాతాను స్వభావానికి యిది తగినట్టుంది. యోనాతాను తండ్రిమీదనున్న గౌరవాన్ని కోల్పోయాడు; అతని తండ్రిని సింహాసనంమీద తిరిగి కూర్చుండబెట్టడంలో ఏ ఆశా లేకుండపోయింది; ఇశ్రాయేలు దేశం యొక్క భవిష్యత్తుపైననే తాను ఆశను కోల్పోయాడు; అతడు భీతుడైనందున కాదుగాని, నిరాశచేత అతడు దానికి పూనుకో లేదని చెప్పబడింది.[19] ఏదియేమైనప్పటికీ, ఫిలిష్తీయుని ఎదుర్కొనడానికి దావీదు ఆ లోయలోనికి దిగినప్పుడు, యోనాతాను హృదయములో ఆశ ఉజ్జీవింపజేయబడింది. అతడు దావీదును బాగా తెలుసుకున్నాడు, ఆశ నిశ్చయంగా కలిగింది. అతడే

సింహాసనానికి తగినవాడని, ఇశ్రాయేలు భవిష్యత్తుకు రక్షణనిచ్చేవాడని అతడు నమ్మాడు.

ఈ పరిశీలన కరక్టుగా ఉంటే, యోనాతాను బహుమానాలకు ప్రాధాన్యత ఉంది. యోనాతాను దావీదుతో ఏమి చెప్పినట్టుందంటే – "సింహాసనానికి నాకున్న హక్కును నేను వదలుకొని, నీ పక్షంగా నేను సపోర్టు చేస్తాను!" అన్నట్టుంది. తరువాత దావీదు యోనాతానుల మధ్య జరిగిన సంఘటనలనుబట్టి ఈ వ్యాఖ్యానం సరియైనదిగా తోస్తుంది.[20] అది యోనాతానుకు ఎంత తగులుబడియయిందో అభినందించడానికి మనకు కష్టమౌతుంది. ఇక్కడ ప్రదర్శించబడిన స్వార్థరాహిత్యం లేఖనాల్లోనేగాని, నిజ జీవితంలోనేగాని అరుదుగా నకలౌతుంది.

స్వార్థరాహిత్యమనేది స్నేహబంధంలో సహజమైన భాగం. ఇవ్వడం అనేది లేకుండ నిజమైన స్నేహబంధం ఉండదు. తరువాత యోనాతాను దావీదుతో, "నీకేమి తోచునో దానినే నేను నీయెడల జరుపుదుననెను" (20:4). నిజమైన స్నేహితులు అలా ఉంటారు – నిజమైన స్నేహితులు ఎవరు ఎక్కువ చేశారనేదాన్ని లెక్కించుకొంటూ ఉండరు. నన్ను, జో – ను అలాటి వందలకొలది మంది స్నేహితులతో దేవుడు దీవించాడు. మా యింటిలో ఉన్న దాదాపు ప్రతిదీ ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏదో ఒక స్నేహితుని బహుమానమై యుంది – దానికి వెనుక కథ కూడా ఉంటుంది. మా యింటి దారిగుండా వెళ్లుతూ చూచే పటాలు, పెయింటింగ్‌లు, రమ్యమైన యితర వస్తువులు, ఆకర్షణీయమైన ఫర్‌నిచర్ – ప్రశస్తమైన స్నేహబంధాన్ని గుర్తు చేస్తూ ఉంటాయి.

## స్నేహబంధము యొక్క పరీక్ష

## (1 సమూ. 18:5-19:7)

ఇప్పుడో మరొకప్పుడో, ప్రతి స్నేహబంధము పరీక్షింపబడుతుంది. నిజముగా స్నేహితులైనవారు తుఫానులను సహితం ఎదుర్కొంటారు. త్వరలోనే దావీదు యోనాతానుల స్నేహం గట్టిగా పరీక్షింపబడింది.

సౌలు యింటిలోనికి దావీదు తొలిగా చేర్చుకొనబడిన తరువాత, రాజాస్థానంలో అతడు చాలా ప్రియుడైయున్నాడు. కొద్ది దినాలలోనే, పచ్చికబయలులో అనామకుడుగా ఉండిన దావీదు, దేశమంతటిలో బాగుగా తెలిసిన మనిషిగా మారిపోయాడు.[21] అయినా, రాజుగారి వద్ద తన పలుకుబడి త్వరలో కారిపోయేదైయుంది. ఒక దినాన సౌలును, అతని సైన్యమును యుద్ధ భూమినుండి తిరిగి వచ్చిన మీదట, "స్త్రీలు గాన ప్రతిగానములు చేయుచు, ... సౌలు వేలకొలదియు, దావీదు పదివేలకొలదియు (శత్రువులను) హతము చేసిరన్నారు" (18:7). తక్షణమే, సౌలు హృదయంలో ఉన్న ప్రేమ ఎండిపోయి, అసూయ నిండింది.[22]

సౌలు అసూయ త్వరలో హంతకుని ఆత్మగా కుళ్లిపోయింది. దావీదును చంపడానికి పలువిధములైన పన్నాగాలు పన్నాడు. హతమయ్యేదానికి బదులు ప్రతి పన్నాగంలోను విజయం సాధించి దావీదు మరి ఎక్కువగా ఎరుగబడినవాడుగాను, గౌరవింపబడిన వాడుగాను రూపొందాడు.[23] కడకు, కుయుక్తిగా ప్రవర్తించవలసిన కాలం గతించి

పోయినట్టు సౌలు తీర్మానించుకున్నాడు. అతడు తన పెద్ద అధికారులనందరిని - యోనాతానుతో సహా - తన చుట్టు పోగుచేసికొన్నాడు, "దావీదును చంపుడని వారికి ఆదేశం జారీచేశాడు" (19:1). ప్రతివాని ముఖంలో వెలువడిన ఆశ్చర్యాన్ని నీవు ఊహించ గలవా? దావీదు జాతీయ వీరుడు!

కొంతసేపు నిన్ను నీవు యోనాతాను స్థలంలో నిలుపుకో - తండ్రికి నమ్మకం, స్నేహితునికి ప్రేమ అనే వాటిమధ్య నీవు నలిగిపోయి ఉంటావు. దావీదుతో యోనాతానుల స్నేహానికి వచ్చిన పరీక్షలలో యిది మొదటిది.

యోనాతాను దావీదును హెచ్చరించి దాగుకొనుమని అతనికి తెలిపాడు (19:2, 3). తన తండ్రి సమక్షంలో తన స్నేహితుని డిఫెండ్ చేయడానికి అతడు తీర్మానించు కున్నాడు. అలా చేయడంలో, యోనాతాను తన ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకున్నాడు ఎందుకంటే రాజాగ్రహమునుండి రాజకుమారుడు సహితము మినహాయించబడడు.[24] వ్యక్తిగతంగా తాను ఎంత కోల్పోయినా, నిజమైన స్నేహితుడు తన స్నేహితుని పేరును దుష్ప్రచారము చేయలేడు.

మరిసటి ఉదయమున, సౌలు యోనాతానులు కలిసి నడిచేటప్పుడు, యోనాతాను దయతోకూడిన ఈ మనవి చేశాడు:

> -నీ సేవకుడైన దావీదు నీ విషయములో ఏ తప్పిదమును చేసినవాడు కాక బహు మేలు చేసెను గనుక, రాజా నీవు అతని విషయములో ఏ పాపము చేయకుందువు గాక.[25] అతడు ప్రాణమునకు తెగించి ఆ ఫిలిష్తీయుని చంపగా యెహోవా ఇశ్రాయేలీయుల కందరికి గొప్ప రక్షణ కలుగజేసెను; అది నీవే చూచి సంతోషించితివి గదా; నిష్కారణముగా దావీదును చంపి నిరపరాధియొక్క ప్రాణము తీసి నీవెందుకు పాపము చేయుదువని మనవి చేయగా[26] (19:4, 5).

పరితాపకరమైన సమయమది: తన కన్నీటితో యోనాతాను మనవి చేస్తున్నాడు, గర్విష్ఠియైన రాజు తాత్కాలికంగా న్యాయబుద్ధితో చలించాడు. "సౌలు యోనాతాను చెప్పిన మాట ఆలకించి - యెహోవా జీవముతోడు అతనికి మరణ శిక్ష విధింపనని ప్రమాణముచేసెను" (19:6). దానితో ఆనందించిన యోనాతాను దావీదును రాజనగరు నకు రప్పించాడు (19:7).

"అవసరతలోని స్నేహితుడే నిజమైన స్నేహితుడని" అనే ఒక సామెత మనకు ఉంది. నేను పసివాడినిగా ఉన్నప్పుడు, ఆ సామెత నన్ను ఆశ్చర్యపరచింది. "అవసరతలో స్నేహితుడు" అంటే "అవసరత ఉన్న స్నేహితుడని" నేను అనుకునేవాడిని. అది "నా స్నేహితుని అవసరంగాని," "నా అవసరత కాదని" తరువాత నాకు అర్థమయ్యింది. నాకు చెడు జరిగే సందర్భంలో సైతం నాతో ఉంటాడు, ఇవ్వడానికి నావద్ద ఏమీ లేకపోయినా, "నా అవసరతలో అతడు స్నేహితుడై ఉంటాడు." ఆలాటి స్నేహితులు మనకందరికి కావాలి, మనమందరం అలాటి స్నేహితులమై ఉండాలి, అట్టి స్నేహితుడు యోనాతాను. తన పక్షంగా నిలిచేవాడొకడు దావీదుకు అవసరమైయున్నాడు - యోనాతాను అలా నిలిచాడు.

# కపటం లేని స్నేహం

## (1 సమూ. 19:8-20:42)

దావీదు రాజనగరుకు తిరిగి వచ్చిన తరువాత, దావీదును చంపననే వాగ్దానం సౌలు త్వరలోనే భంగం చేసాడు.[27] (గతంలో రెండుమార్లు ప్రయత్నించినా) ఇప్పుడు దావీదును తన బల్లెముతో చంపబోయాడు. గోడలో గుచ్చుకుని వేలాడుతున్న ఆ ఆయుధాన్ని తిలకించినప్పుడు, అతనికి పాయింట్ అర్థమయ్యింది. అతడు చీకటిలోనికి పారిపోయాడు.

అతడు మొదటిగా తన సొంత యింటికి వెళ్లాడు,[28] అటు పిమ్మట కొన్ని సంవత్సరాలకు ముందు తన్ను రాజుగా అభిషేకించిన సమూయేలునొద్దకు వెళ్లాడు. ఆ ప్రవక్తకు విరోధంగా తన చెయ్యినెత్తడానికి ఎవడూ సాహసించడు. అయితే సౌలు మాత్రం – మూడు గుంపులుగా చేసి హంతకులను పంపాడు. దేవుడు ఆ వర్తమానికులకును సౌలుకును తన ఆత్మను పంపుట ద్వారా జోక్యం కలిగించుకున్నాడు. దావీదు తిరిగి పారిపోగా, సౌలు నేలమీద పడినవాడై ఏవో మాటలు పలికాడు.[29]

సౌలు తాత్కాలికంగా శక్తిహీనుడుగా చేయబడినప్పుడు, దావీదు తన స్నేహితుడు యోనాతానును చూచుటకు గిబియాకు తిరిగివచ్చాడు. మరోసారి యోనాతాను సౌలుకు దావీదుకు మధ్యవర్తిగా కార్యం చేసి ఉండేవాడేమో, దావీదు యోనాతానుకు తన హృదయాన్ని విప్పాడు, “నా ప్రాణము తీయ వెదకునట్లు నీ తండ్రి దృష్టికి నేను చేసిన పాపమేమి?” అని దావీదు విలపించాడు (1 సమూ. 20:1).

తన తండ్రి నిష్టగా ప్రమాణం చేసి, “అతనికి మరణ శిక్ష విధింపబడదు” (19:6) అని మాట యిచ్చినందున, సౌలు దావీదును చంప వెదకుతున్నాడన్న సమాచారము (20:2) యోనాతాను నమ్మలేకయున్నాడు.

అది వాస్తవమని దావీదు నొక్కి యిలా చెప్పాడు: “... యెహోవా జీవముతోడు నీ జీవముతోడు నిజముగా నాకును మరణమునకును అడుగు మాత్రమున్నది” (20:3).

దావీదు మనస్సులో ఒక ఆలోచన ఉంది. తాను హింసింపబడుతున్న భావన తనకు లేనట్టు మొదట అతడు యోనాతానును ఒప్పించాలనుకున్నాడు. యోనాతానుకు తనకున్న బాంధవ్యం అతని మనస్సులో అతి ప్రధాన స్థానాన్ని ఆక్రమించుకొంది (20:8).[30] అతడు తన స్నేహితునితో యిలా అన్నాడు, “ఇదిగో, రేపటి దినము అమావాస్య అప్పుడు నేను తప్పక కూర్చుండి రాజుతో భోజనము చేయవలెను” (20:5). నెలలో ఒకదినము విశ్రాంతి దినముగా ధర్మశాస్త్రం నియమించింది.[31] “కాబినెట్ మీటింగ్స్” సౌలు ఈ దినాల్లో జరిగించేవాడేమో: అందులో ప్రముఖులైన యోనాతాను, అబ్నేరు, దావీదు అనేవారు ప్రభుత్వంలోనే ఉన్నారు.[32] దావీదు యింకా యిలా అన్నాడు:

> ఇంతలో నీ తండ్రి నేను లేకపోవుట కనుగొనగా నీవు ఈ మాట చెప్పవలెను – దావీదు ఇంటివారికి[33] ఏటేట బలి చెల్లించు మర్యాద కద్దు కాబట్టి అతడు బేత్లెహేమను తన పట్టణమునకు పోవలెనని నన్ను బ్రతిమాలి నాయొద్ద సెలవుపుచ్చుకొనెను. అతడు మంచిదని సెలవిచ్చిన యెడల నీ దాసుడనైన నాకు క్షేమము కలుగును; అతడు

బహుగా కోపించినయెడల[34] అతడు నాకు కీడుచేయ తాత్పర్యము గలవాడైయున్నాడని నీవు తెలిసికొనుము (20:6, 7).

యోనాతాను చాలా కదిలింపబడినవాడై దావీదుకు అతడు యిలా మాట యిచ్చాడు:

... ఇశ్రాయేలీయులకు దేవుడైన యెహోవా సాక్షి; రేపైనను ఎల్లుండియైనను ఈ వేళప్పుడు నా తండ్రిని శోధింతును; అప్పుడు దావీదునకు క్షేమమవునని నేను తెలిసికొనిన యెడల నేను ఆ వర్తమానము నీకు పంపకపోవుదునా? అయితే నా తండ్రి నీకు కీడు చేయ నుద్దేశించుచున్నాడని నేను తెలిసికొనినయెడల దాని నీకు తెలియజేసి నీవు క్షేమముగా వెళ్లునట్లు నిన్ను పంపివేయనియెడల యెహోవా నాకు గొప్ప అపాయము కలుగజేయు గాక. యెహోవా నా తండ్రికి తోడుగా ఉండినట్లు నీకును తోడుగా ఉండునుగాక ... (20:12, 13).[35]

సౌలు తన సామ్రాజ్యంలో ఉన్న సమస్త బలాన్ని దావీదును చంపడానికి ఉపయోగిస్తే, దేవుడైన యెహోవా మాత్రమే అతని రక్షించగలుగును.

యోనాతాను తన హృదయాన్ని దావీదునకు విప్పి దేవుడైన యెహోవాయందలి తన విశ్వాసాన్ని భయభక్తిని బయలుపరచాడు. దేవుడు దావీదుతో ఉంటాడనియు, దావీదు తరువాత రాజవుతాడని రూఢిగా నమ్మి, యోనాతాను యిలా అడిగాడు:

అయితే నేను బ్రదికియుండినయెడల నేను చావకుండ యెహోవా దయచూపు నట్లుగా[36] నీవు నాకు దయచూపక పోయినయెడలనేమి, నేను చనిపోయినయెడల[37] యెహోవా దావీదు శత్రువులను ఒకడైన భూమిమీద నిలువకుండ నిర్మూలము చేసిన తరువాత నీవు నా సంతతివారికి దయచూపక పోయినయెడలనేమి యెహోవా నిన్ను విసర్జించును గాక (20:14, 15).

లేఖనాలకు సంబంధించినంతవరకు యోనాతాను దావీదుతో చేసిన విన్నపం యిదియే. దావీదు దానికి సమ్మతించాడు.[38] మరియు ఆ యిద్దరు స్నేహితులు వారి బంధాలను ఒకరితో నొకరు సరిక్రొత్తవిగా చేసికొన్నారు (20:16, 17).

రాజు యొక్క గూఢాచారులు ఎక్కడంటే అక్కడ తిరుగుతూ ఉండగా, సౌలు ఉద్దేశాలను గూర్చిన వర్తమానం యోనాతానుకు అందేదెలా? ఈ ఒక్క వివరాన్ని దావీదు తెలిసికో గోరాడు. యోనాతానుకు ఒక ఆలోచన ఉంది: అప్పటినుండి మూడు రోజులవరకు, బాగుగా తెలిసిన ఒక గురుతు వద్దనున్న పొలములో దావీదు దాగి ఉండాలి. యోనాతాను టార్గెట్ ప్రాక్టిసుకు అక్కడికి వస్తాడు. అతడు తన బాణం విసిరే విధానం, మరియు తన సేవకునికి అతడిచ్చే ఆదేశాలు, వార్తలు మంచివా చెడ్డవా అని సూచిస్తాయి.

దావీదు అతని విడిచి వెళ్లేటప్పుడు, యోనాతాను, "... నీకును నాకును సర్వకాలము యెహోవాయే సాక్షి" (20:23).

మరుసటి దినమున, సౌలును, యోనాతానును, అబ్నేరును రాజు భోజనపు బల్ల వద్ద కూర్చున్నారు, "అయితే దావీదు స్థలము ఖాళీగా నుండెను" (20:25). మొదటి దినాన, వారి ఆచారం చొప్పున అపవిత్రుడేమోనని సౌలు తలంచాడు.[39] (ఆచార

సంబధమైన అపవిత్రతనుండి శుద్ధీకరించబడడానికి ఒక రోజు పడుతుంది[40].) రెండవ దినాన కూడా దావీదు హాజరు కానందున, సౌలుకు అనుమానం వచ్చింది. దావీదు ఎక్కడ ఉన్నది ఎవనికైనా తెలిసియుంటే, అతడు యోనాతానైయుండాలి. "నిన్నయు నేడును యెష్షయి కుమారుడు భోజనమునకు రాకపోవుట ఏమని" సౌలు యోనాతానును అడిగాడు (20:27).

దావీదు తనకు చెప్పిన మాటలకు కొంత కల్పనతో యోనాతాను సౌలుకు తెలియజేశాడు (20:28, 29).

సౌలు కోపంతో మండిపడ్డాడు. అతని "కోపము యోనాతానుమీద రగులుకొంది" (20:30ఎ). తన కుమారుని మీద విరుచుకు పడ్డాడు:

> ఆగడగొట్టుదాని[41] కొడుకా, నీకును నీ తల్లి మానమునకును సిగ్గుకలుగునట్లుగా నీవు యెష్షయి[42] కుమారుని స్వీకరించిన సంగతి నాకు తెలిసినది కాదా?[43] యెష్షయి కుమారుడు భూమిమీద బ్రదుకునంతకాలము నీకైనను నీ రాజ్యమునకైనను స్థిరత కలుగదు గదా; కాబట్టి నీవు వర్తమానము పంపి అతనిని నా దగ్గరకు రప్పించుము, నిజముగా అతడు మరణమునకర్హుడని చెప్పెను (20:30బి–31).

దావీదు రాజద్రోహం చేస్తున్నాడు గనుక మరణానికి పాత్రుడని సౌలు భావిస్తున్నాడు. కండ్లలో నిప్పులు కక్కుతూ, హృదయంలో చంపాలనే ఆలోచనగల రాజు ఎదుట నిలబడడం అంత మంచిపని కాదు. అయితే యోనాతాను తన స్నేహితుని ప్రాణానికి హాని కలిగించలేదు. "అతడెందుకు మరణ శిక్షనొందవలెను? అతడు ఏమి చేసెనని" రాజును అడిగాడు (20:32).

ఇప్పుడంతా సౌలు స్వాధీనం తప్పిపోయింది. తన బల్లెముతో సౌలు దావీదును ముమ్మారు చంప ప్రయత్నించాడు. ఇప్పుడు తన బల్లెమును తన కుమారుని మీదనే విసిరాడు (20:33)!

యోనాతాను కొంతసేపు కూర్చుండి, కోపంతో వణకుతూ, లేచినిలిచి గదిలోనుండి త్వరగా వెళ్లిపోయాడు (20:34). తన్ను చంపడానికి తన తండ్రికి మరో అవకాశం ఇవ్వాలనుకోలేదు. తన తండ్రి తన్ను ఏమి చేయబోతాడో అనే విషయాన్ని గూర్చి కూడా అతడు భయపడియుండవచ్చు.

యోనాతాను నిరాశలో మునిగిపోయాడు, అతని మనస్సులో ఉన్న అనుమానాలన్నీ తొలగాయి.[44] దావీదు చెప్పిందే నిజం; తన తండ్రి తన స్నేహితుని చంపాలని నిర్ణయించాడు.

మరునాటి ఉదయాన, దావీదుకు యిచ్చిన మాటచొప్పున భారమైన హృదయంతో యోనాతాను బయలుదేరాడు. అంతా మామూలుగా ఉన్నట్టే కన్పించడానికి గాను, ఒక యువకుడైన సేవకుని తన ఆయుధములు మోయడానికిని, అంబులు ఏరుకొని రావడానికిని వెంటబెట్టుకొని వెళ్లాడు. తాను ఆ చోటుకు చేరుకున్నప్పుడు, కొన్ని అంబులను వదిలాడు, సేవకునిచే వాటిని తెప్పించాడు. "ఆ బాణము నీ వెనుకనున్నదని చెప్పి వాని వెనుకనుండి" యోనాతాను కేకవేశాడు (20:37). సౌలు దావీదును చంపడానికి

తీర్మానించుకున్నాడు, పారిపోవడం కంటే దావీదుకు గత్యంతరం లేదు అని తెలపడానికి సూచింపబడే గురుతు అది.

తన విల్లును వెనుకకు లాగునప్పుడెల్లా యోనాతాను కన్నులు సౌలు గూఢాచారులు అక్కడ తిరుగుతున్నారేమోనని కనిపెడుతూనే ఉన్నాయి.[45] ఆ చుట్టు ప్రక్కల ఎవరూ లేరనే నిర్ధారణ జరిగినప్పుడు, తనకు సరిపోయినంత అభ్యాసం అయ్యిందని, ఆ సేవకుని అతడు పట్టణానికి పంపివేశాడు (20:40).

ఆ సేవకుడు కనుమేరను దాటినప్పుడు, దావీదు తాను దాగియున్న చోటునుండి లేచాడు,[46] అతడు దుఃఖం కలిగిన ముఖంతో ఉన్నాడు. ఆ వర్తమానమందు దాగిన సంగతి దావీదుకును యోనాతానుకును తెలుసు, చెప్పనక్కరలేదు. అతడు ఆగలేక పోయాడు, యోనాతాను వెళ్లలేకపోయాడు. యోనాతాను తండ్రిది తప్పు, కాని అతడు ఎంతైనా అతని తండ్రి కదా, న్యాయ ప్రకారం కొడుకు తండ్రివైపునే ఉండాలి.

ఆ యిద్దరు స్నేహితులు ఒకరినొకరు సంబోధించుకున్న దృశ్యం[47] హృదయాన్ని బ్రద్దలు చేస్తుంది, ఆ తరువాత కన్నీటిని తెస్తుంది. 41వ వచనం యిలా అంటుంది: “వాడు వెళ్లిపోయిన వెంటనే దావీదు దక్షణపు దిక్కునుండి బయటికి వచ్చి మూడు మారులు సాష్టాంగ నమస్కారము చేసిన తరువాత వారు ఒకరినొకరు ముద్దుపెట్టుకొనుచు ఏడ్చుచుండిరి. ఈలాగుండగా దావీదు మరింత బిగ్గరగా ఏడ్చెను.”

“స్నేహితుడంటే అతని దగ్గర ఏ దాపరికమూ ఉండకూడదని” ఒక వ్యక్తి అన్నాడు.[48] 20వ అధ్యాయంలో దావీదు తన హృదయాన్ని యోనాతానుకు కుమ్మరించినట్టు మనం చూచాం. యోనాతానైతే తన భయాలను యథార్థంగా బయటపెట్టి దావీదు వాగ్దానాన్ని కోరాడు. వయస్సు వచ్చినవాళ్లు, బలవంతులైన పురుషులు, రణరంగమందు అనుభవ శాలులైనవారు కన్నీళ్లు కార్చుతున్నారు – వారిద్దరు కలిసి ఏడ్చుతూ ఉన్నారు. (“నిజమైన మనుష్యులు” ఏడుస్తారు.) దాపరికం లేకపోవడం స్నేహ బంధంలో అందమైన విషయం. నీ నిజమైన స్నేహితునితో దాపరికంలేకుండా యథార్థంగా ఉండవచ్చు, అతడు నిన్ను అంగీకరిస్తాడు. నీ లోపాలేమో నీ నిజమైన స్నేహితునికి తెలుసు అయినా నిన్ను ప్రేమిస్తాడు.

కడకు దావీదు యోనాతానులు విడిపోయే సమయం వచ్చింది.

> అంతట యోనాతాను – యెహోవా నీకును నాకును మధ్యను నీ సంతతికిని నా సంతతికిని మధ్యను ఎన్నటెన్నటికి సాక్షిగా నుండునుగాక. మనమిద్దరము యెహోవా నామమునుబట్టి ప్రమాణము చేసికొనియున్నాము గనుక మనస్సులో నెమ్మదిగలిగి పొమ్మని దావీదుతో చెప్పగా దావీదు లేచి వెళ్లిపోయెను; యోనాతానును పట్టణమునకు తిరిగి వచ్చెను (20:42).

యోనాతాను పట్టణానికి తిరిగి వచ్చాడు. తమ సంబంధాన్ని గురించి పరిష్కారం లేని సమస్యలు అతని హృదయాన్ని భారం చేసాయి. అతడు శూన్య హృదయుడయ్యాడు. దావీదు అతని ప్రాణాన్ని గురించి భయపడుతూ[49] అరణ్యం వైపు వెళ్లిపోయాడు.

## దృఢమైన స్నేహబంధం

## (1 సమూ. 21:1-23:16)

దావీదు మొదట ప్రత్యక్ష గుడారమున్న నోబుకు పారిపోయాడు. ఫిలిష్తీయుల పట్టణమైన గాతుకు పారిపోవడానికి తన ప్రయాణాన్ని సాగించాడు. ఫిలిష్తీయులు అతని పోలికను గుర్తుపట్టారు, యూదాకు పశ్చిమ దిశగానున్న అదుల్లాము గుహకు అతడు పారిపోయాడు. అక్కడ అతడు కొందరికి నాయకుడయ్యాడు. తానెక్కడికి వెళ్లినా, విశ్రమించకుండ సౌలు అతనిని వెంటాడుతునే ఉన్నాడు.[50] ఎట్టకేలకు దావీదును అతని మనుష్యులును జీఫు అరణ్యంలోని ఒక వనంలో దాక్కోవలసి వచ్చింది (23:15). ఇక్కడ దావీదును అతని స్నేహితున్ని కడపటి సారిగా కలిసికొన్నాడు.[51]

"అప్పుడు సౌలు కుమారుడైన యోనాతాను లేచి, వనములోనున్న దావీదునొద్దకు వచ్చాడు" (23:16ఎ). దీనిగూర్చి ఆలోచించు. సౌలు దావీదుకొరకు అన్నిచోట్ల వెదకుతున్నా వానిని కనుగొనలేకపోయాడు. యోనాతాను ఒక ఉదయాన లేచి, "నేను దీన్ని భరించలేను. నేను దావీదును చూచి తీరాలి" అనుకున్నాడు. అతడు తన సంచిలో కొన్ని వస్తువులను వేసికొన్నాడు, వనంలో ఉన్న దావీదు వద్దకు వచ్చాడు. దాన్నిబట్టి నాకేమి తోస్తుందంటే, యోనాతానుకు సొంత గూఢాచారులున్నారని, దావీదుకు ఏమి సంభవిస్తుందో చూడడానికి వారు ఏర్పాటయ్యారు. దావీదు ఎక్కడ ఉన్నాడో అతనికి తెలుసు, అతడు వాని వద్దకు వెళ్లాడు.

స్నేహబంధమంటే అలాటిది. అనేక మైళ్లు నీవు స్నేహితులకు దూరాన ఉండచ్చు. కాని అతడు నీ ఆలోచనలలోను, అభిమానాలలోను నిలిచి యుంటాడు. నీవు ఉత్తరాలు కార్డులు, ఫోనుకాల్సుతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకోవచ్చు. నీవు అతనితో సంబంధం కలిగి ఉంటావు, అతని ప్రాణానికి ఏమి సంభవిస్తుందో నీకు తెలుస్తుంది. అతడు సంతోషించేటప్పుడు నీవును సంతోషిస్తావు; అతడు ఏడ్చేటప్పుడు నీవుకూడా ఏడుస్తావు (రోమా 12:15). దూరంగా ఉండడాన్ని నీవు భరించలేనప్పుడు, అది కాస్తసేపే అయినప్పటికిని నీవు అతనిని కలిసికొనే మార్గం వెదకుతావు.

ఈ పయనంలో యోనాతాను ఎలాంటి అపాయాన్ని ఎదుర్కుంటాడో నొక్కి చెప్పలేం దావీదు పక్షంగా ఉన్నవారినెవరినైనా చంపడానికి సౌలు వెనుదీయడు.[52] తన సొంత కుమారుని సహితం చంప వెనుదీయడని ముందే మనకు తెలుసు. దావీదును దర్శించ డానికి గాను యోనాతాను తన ప్రాణాన్ని ఎరగా పెట్టాడు. అసలు స్నేహితుడంటే అట్టివాడే. ప్రభువైన యేసు యిలా అన్నారు, "తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" (యోహాను 15:13).

## స్నేహబంధానికి గల ప్రోత్సాహము

## (1 సమూ. 23:16-18)

యోనాతాను దావీదు వద్దకు ఎందుకు వెళ్లాడు? అతనితో కలసి ఆనందించడానికి అని నేను నిశ్చయంగా అనుకుంటాను. కాని దానికంటే మించినది యింకా ఎంతో

ఉంది. సౌలుకు కన్పిస్తే చంపేస్తాడనే భయంతో రోజు రోజుకి దావీదు ఎంత నిరాశపడి ఉంటాడో యోనాతానుకు తెలుసు, స్నేహితులు స్నేహితుల బాధను తెలుసుకుంటారు. దావీదును బలపరచడానికి అతని వద్దకు వెళ్లాడు. "అప్పుడు సౌలు కుమారుడైన యోనాతాను లేచి, వనములోనున్న దావీదునొద్దకువచ్చి ... దేవునిబట్టి అతని బలపరచెను" (23:16). ఆది భాషలో "బలపరచెను" అనే మాటకు "అతని చేతులను బలపరచెను" [53] అని అక్షరార్థం.

యోనాతాను "దావీదును దేవునిబట్టి బలపరచెను." దేవుని ఏర్పాట్లు, ఆయన ఉద్దేశాలనుబట్టి అతడు దావీదును బలపరచాడు. దేవుడు అతనికి విజయం కలిగిస్తాడని, తన తండ్రి ప్రయత్నాలన్నీ విఫలం కానున్నాయని నమ్మి దావీదుతో ఆ విషయాన్ని పంచుకున్నాడు: "భయపడకు, నా తండ్రియైన సౌలు చేయి నిన్ను కనుగొనలేదు, నీవు తప్పక ఇశ్రాయేలుకు రాజువగుదువు, నీ పక్కన నేనుంటా[54]; నా తండ్రియైన సౌలుకు యిది కూడా తెలుసు[55]" (23:17).

ఆలాటి స్నేహితులు చాలా ప్రత్యేకమైనవారు, ప్రోత్సహించి, బలపరచి, ముందు క్షేమం కలుగుతుందని చెప్పే జనం చుట్టు ఉంటే, నీవు ఆనందించవా?[56] స్నేహితులు ఒకరినొకరు బలపరచుకుంటారు. నేడు నేను నిరాశపడినట్లయితే, నా స్నేహితుడు నన్ను లేవనెత్తుతాడు. రేపు నా స్నేహితుడు నిరాశపడవచ్చు, నేనతనిని ఉత్తేజపరుస్తా. ఒకరినొకరు బలపరచుకొనడంతో కూడినది స్నేహబంధం.

అన్నిటికంటె మిన్నగా, "మన చేతులను ప్రభువునందు బలపరచే" యోనాతానువంటి స్నేహితులు మనకు కావాలి. ప్రభువునకు మనం నమ్మకమైనవారమైయుండేలా ప్రోత్సహించే "స్నేహితులు" కావాలి. ప్రభువును[57] సేవించడం తేలికయ్యేలా కొందరు చేస్తారు, కష్టమయ్యేలా మరికొందరు చేస్తారు.[58] "దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును" అని పౌలు హెచ్చరించాడు (1 కొరింథీ. 15:33). నీ స్నేహితులను జాగ్రత్తగా ఎన్నిక చేసికో; నీ నిత్యత్వం ఎక్కడ గడపగలవో దానిని తీర్మానించడంలో వారు నీకు సహాయ పడగలరు.

వీడ్కోలువల్ల కలిగిన దుఃఖమును మన ఊహకు మిగిలిపోయాయి. దావీదు యోనాతానులు తమ నిబంధనలను సరిక్రొత్తవిగా చేసికొనిన పిమ్మట, "దావీదు వనములో నిలిచెను, యోనాతాను తన యింటికి తిరిగి వెళ్లెను" (1 సమూ. 23:18). ఒకరినొకరు మరెన్నడు చూచుకొనే అవకాశంలేకుండా వేరైపోయారు.

## స్నేహబంధములోని ఆవేదన

## (2 సమూ. 1)

ఒకనికి నిన్ను నీవు వ్యక్తపర్చుకుంటే, రక్షణలేని లేక భద్రతలేని స్థితిలో నిన్ను నీవు పెట్టుకున్నట్టే. నీ హృదయాన్ని ఎలమీద పెట్టుకున్నప్పుడు, అది నలిపివేయబడవచ్చు. దానికి ప్రతిగానున్నదేమంటే, గాలిలేని దుమ్ము స్థలంలో నీ హృదయాన్ని బంధిస్తే, ఊపిరి తిరగక చచ్చిపోతుంది. నీ హృదయానికి బాధ తెలియకపోవచ్చు, కాని దానికి సంతోషం

కూడా తెలియకపోవచ్చు. నీ జీవితాన్ని మరొకదానితో పోల్చి చూడు; జీవితానికి మార్గం యిదే.

యోనాతాను దావీదుల యొక్క కన్నీళ్లను మనం చూచాం; వేదనాకరమైన వారి వీడ్కోలును మనం వీక్షించాం. దావీదు యోనాతానుల స్నేహంలోని అతి చేదైన తుది అధ్యాయంలో, దాని నిండ బాధ కనిపిస్తుంది.

ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల మధ్య జరిగిన దురదృష్టమైన యుద్ధాన్ని గూర్చిన వర్తమానం అమాలేకీయులు అందుకున్నప్పటికి వారితో దావీదుకును, అతని మనుష్యులకును కలిగిన ఎదురు పోరాటంనుంచి అప్పుడే కోలుకుంటున్నారు. ఈ వర్తమానం తెచ్చినవానిని భయపడుతున్న దావీదు, "సంగతులు ఎలా జరిగాయ్?" అని అడిగాడు (1:4ఎ).

ఆ యువకుడు చెప్పిన మాటలు దావీదు గుండెలో కత్తిని గుచ్చాయి: "జనులు యుద్ధమందు నిలువలేక పారిపోయిరి. అనేకులు పడి చచ్చిరి, సౌలును అతని కుమారుడైన యోనాతానును మరణమైరి అనెను" (1:4బి).

దావీదు దాన్ని నమ్మదలచుకో లేదు (1:5). అయినా కన్నులారా చూచినవాడు యిచ్చిన సమాచారాన్నిబట్టి, దావీదు తన స్నేహితుడు చనిపోయాడన్న సంగతి తెలిసికొన్నాడు.

> దావీదు ఆ వార్త విని తన వస్త్రములు చింపుకొనెను. అతనియొద్ద నున్న వారందరును ఆలాగున చేసి సౌలును, యోనాతానును యెహోవా జనులును ఇశ్రాయేలు ఇంటివారును యుద్ధములో కూలిరని వారిని గూర్చి దుఃఖపడుచు ఏడ్చుచు సాయంత్రము వరకు ఉపవాసముండిరి (1:11, 12).

1:19-27లో కన్పించే మనోహరమైన స్తుతి గీతాన్ని దావీదు రాసాడు. ఆ దుఃఖ వచనం సౌలు యోనాతానుల నిద్దరిని ప్రస్తావించినా, ప్రాథమిక ఉద్దేశము దాని పేరులోనే ప్రత్యక్షమయ్యింది: "ధనుర్గీతము" (1:18). ధనస్సు అనేది యోనాతాను యొక్క ట్రేడ్ మార్క్ అది సౌలుది కాదు. స్నేహితుల స్మృతి చిహ్నాలు అనేకములు రాళ్లతోను, మార్బుల్ తోను నిలుపబడతాయి. అయితే ఏదియు దావీదు యోనాతానుకు సమర్పించిన శ్లాఘ్య వాక్యాన్ని అధిగమించలేదు.

పాటలో యోనాతాను అతని తండ్రి యొక్కయు యుద్ధ సామర్థ్యాన్ని దావీదు శ్లాఘించాడు (1:22). యోనాతాను తన తండ్రిపట్ల కనుపరచిన నమ్మకాన్ని, నిజాయితిని అతడు పొగిడాడు (1:23). అన్నిటికంటె పైగా, దావీదు తాను పోగొట్టుకొన్న దాని విషయంలో విలాపగీతం పాడాడు:

> యుద్ధరంగమునందు బలాఢ్యులు పడియున్నారు<br>
> నీ ఉన్నతస్థలములలో యోనాతాను హతమాయెను.<br>
> నా సహోదరుడా, యోనాతానా<br>
> నీవు నాకు అతిమనోహరుడవై యుంటివి<br>
> నీ నిమిత్తము నేను బహు శోకము నొందుచున్నాను

నాయందు నీకున్న ప్రేమ బహు వింతైనది
స్త్రీలు చూపు ప్రేమకంటెను అది అధికమైనది.[59]
అయ్యయ్యో బలాఢ్యులు పడిపోయిరి
యుద్ధసన్నద్ధులు నశించిపోయిరి (1:25-27).

అవును, సన్నిహితమైన స్నేహబంధాన్ని నీవు పెంచుకున్నప్పుడు, బాధను నీవు వ్యక్తపరచుతావు. దావీదు తన హృదయం భగ్నమైనందువల్ల, యోనాతానుకు తన సంతాపాన్ని వ్యక్తం చేయలేదని అనుకోడం తప్పు. కాని అతని మరణాన్ని పండుగగా చేసి, విలువైన అతని స్మారక చిహ్నాన్ని హృదయంలో దాచుకున్నాడు. నేను మరలా చెప్పుతున్నా, జీవించడానికి అదే మార్గం.

## ముగింపు

ఈ పాఠం స్నేహబంధానికి కానుకయే కాని, దానికంటే ఎక్కువైయుంటుందని నేను నిరీక్షిస్తాను. అది మన అందరికి సవాలుగా ఉండాలని నేను ప్రార్థిస్తాను.

కొన్ని సంవత్సరాల క్రిందట, ఒక ప్రీచర్ ఆ బస్తీలోని పేదవాళ్లుండే చోటుకు తన కారు నడుపుకొంటూ వెళ్లిన కథను నేను విన్నాను.[60] అతడు వెళ్లిన యింటిలోనుండి వెలుపలికి వచ్చేటప్పటికి, అతని క్రొత్త కారును పొగడుతూ చినిగిపోయిన దుస్తులు వేసికొనియున్న ఒక బాలుని అతడు చూచాడట. “ఇది ఒక కారు మిస్టర్!” అని ఆ బాలుడు అన్నాడట. మరికొంత వివరణతో తలంచి, “ఈ కారును కొనగల స్తోమత నాకులేదు. నా పనికి అనుకూలంగా ఉండడానికి కార్ల వ్యాపారం చేస్తున్న నా స్నేహితుడొకడు దీనిని నాకిచ్చాడు” అని ఆ ప్రీచర్ అన్నాడట. ఆ కుర్రాడు దాన్ని గూర్చి కొంచెంసేపు ఆలోచించి, “నేను అలాటి స్నేహితుడనై ఉండగోరతాను” అన్నాడట.

నేను మొదట ఆ కథను విన్నప్పుడు, “నాకు కూడా అలాటి స్నేహితుడుంటే బాగుండును” అని ఆ బాలుడన్నట్టు అనిపించింది. వాని మాటలకు నేను చలించాను. “నేను అలాటి ఒక స్నేహితుడనై ఉండగోరతాను.”

స్నేహాన్ని నేను “బంధము,” “స్వార్థ రహితము,” “రాబోయే పరీక్షల నెదుర్కొనే సామర్థ్యము,” “నిష్కాపట్యము,” “దృఢత్వము,” “ప్రోత్సాహము” అనే మాటలను ఉపయోగించి వర్ణించినప్పుడు, “నాకు అలాటి ఒక స్నేహితుడుంటే బాగుండును” అని అనిపించి ఉంటుంది. అలాగైతే, “నేను అలాటి ఒక స్నేహితుడనై ఉండగోరుదును” అనే దానికి మార్చుకుందాం.

ఈ పాఠం మొదట్లో, దీన్ని చదివినవారికి సహాయపడుతుందని, ప్రత్యేకించి, స్నేహితులు లేనివారికి సహాయపడుతుందని ఆశించాను. నేను నీకు రెండు సంగతులను చెప్పనీ: నీకు స్నేహితులు లేకపోతే, స్నేహితుడు ఎవనికి కావాలో కనుక్కొని, మనం మాట్లాడుకున్న స్నేహితుడిలా ఉండు. “స్నేహితులు కలిగినవాడు స్నేహితుడిగా తన్ను తాను కనుపరచుకోవాలి” అనేది యింకను సత్యమే.[61]

రెండవది (అతి ప్రాముఖ్యమైనది), మనం వర్ణించిన యోగ్యతలు గల ఒక స్నేహితుడున్నాడని జ్ఞాపకముంచుకో – “సుంకరులకును పాపులకును స్నేహితుడని” పిలువబడిన

వాడు (మత్తయి 11:19: లూకా 7:34), తనవారిని “స్నేహితులని” ఆయన పిలిచాడు (లూకా 12:4; యోహాను 15:15). ఆయన నీకు స్నేహితుడా? “నేను మీ కాజ్ఞాపించిన వాటిని చేసినయెడల, మీరు నా స్నేహితులైయుందురు” (యోహాను 15:14) అని ఆయన చెప్పినది జ్ఞాపకముంచుకో. మనకితర స్నేహితులెందరున్నా, లేకున్నా, ఈ స్నేహితుని మనం కలిగియుండాలి!

## దృశ్య - సహాయముల నోట్సు:

“స్నేహము” అనే ఒక పెద్ద బోర్డు డిస్‌ప్లే చేస్తే పాఠం ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఇంకా వివరంగా చూపాలంటే, కావాలంటే, పెద్ద అక్షరాలతో చార్టు తయారు చేయి:

స్నేహము

| |
|---|
| |

యొక్క

పాఠం మెయిన్ పాయింట్స్‌ను ఆ ఖాళీలో పెట్టేలా “బంధము,” “స్వార్థ రహితము,” “పరీక్ష,” “నిష్కాపట్యము,” “దృఢత్వము,” “ప్రోత్సాహము,” “వేదన” అనే కార్డులు తయారు చేయి.

---

సూచనలు

[1]లేఖన భాగాలు కాకుండ, మొదటి పేరాలో ఉన్న కొటేషన్ Frank Crane, *A Friend Like You* (Heartland Samplers, Inc., 1991), devotional calenderనుండి తీయబడింది. [2]పరమగీతం 5:16 గమనించు. [3]*The Friendless American Male* అనే పుస్తకం ప్రస్తుతం మార్కెట్టులో ఉంది. [4]సౌలుకొరకు రెగ్యులర్‌గా దావీదు సితారా వాయిస్తున్నట్టయితే, సౌలు దావీదును ఎరుగలేకపోయెనను ప్రశ్న ఉద్భవిస్తుంది (1 సమూ. 16:23; 17:15లతో పోల్చి చూడు). ఆయా వివరణలకు అవకాశముంది (సౌలుకొరకు దావీదు వాయించి కొంతకాలం జరిగియుండవచ్చు – దావీదు రూపం మారియుండవచ్చు. తరువాత తనకు గడ్డము పొడవుగా ఉన్నట్టు చెప్పబడింది – 1 సమూ. 21:13; అది అప్పటికే ప్రారంభమై యుండవచ్చు.) ఎక్కువ సమయం సౌలు మతి తప్పినవాడుగా ఉండడంవలన, అది తన జ్ఞాపక శక్తిని దెబ్బతీసియుండవచ్చు. పాఠంలో యివ్వబడినట్టు మేలైన వివరణ ఏమంటే, దావీదు ఎవరు అని సౌలు అడగలేదు, కాని అతని తండ్రి ఎవరు అని అడిగాడు, తన రాజనగరునకు దావీదును చేర్చుకునేదానికి అది సిద్ధపాటుగా అడిగియుండవచ్చు. [5]ఇంతకుముందుగానే దావీదు తండ్రి ఎవడైనది సౌలు విన్నాడు (1 సమూ. 16:18–22). అయినా, పేర్లు జ్ఞాపకముంచుకొనడంలో సమస్యలున్నవాడు (అనుదినము నేను పిలువనివారు)గా, సౌలు ఎలా మరచిపోయి ఉంటాడో నేను గ్రహించగలను. [6]“దావీదు నా అనుగ్రహము పొందెను గనుక అతడు నా సముఖమందు సేవ చేయుటకు ఒప్పు కొనుమని” యెష్షయికి సౌలు వర్తమానం పంపింది ఈ సమయంలో కావచ్చు (1 సమూ. 16:22). [7]యోనాతాను అంటే “యెహోవా దయచేసెను” అని అర్థం. [8]1 సమూ. 13:14. [9]1 సమూ. 14:45. [10]1 సమూ. 18:3తో 1 సమూ. 20:16ను పోల్చి చూడు.

[11]యోనాతానుకు “సేవకుడైయున్నట్టు” దావీదు తన్ను సూచించుకొంటునే వచ్చాడు, గమనించు (1 సమూ. 20:8). [12]1 సమూ. 20:41; 2 సమూ. 1:26; వగైరాలు. [13]1 సమూ. 20:16. [14]1 సమూ. 20:23 చూడు. అది “యెహోవా పేరట నిబంధన” అని చెప్ప బడింది గమనించు (1 సమూ. 20:8). [15]1 సమూ. 13:22 గమనించు – తరువాత ఫిలిష్తీయులపై ఇశ్రాయేలీయులు పొందిన జయమువలన కొన్ని ఖడ్గములు లాగుకొనినా, తరువాత దావీదును అతని మనుష్యులును కనీసం నాల్గువందల ఖడ్గాలను కలిగియున్నారు (1 సమూ. 25:13).

[16]1 సమూ. 20:20నుండి; 2 సమూ. 1:17, 18, 22. [17]నేడు మనం ఉపయోగించే ఎక్స్‌ప్రెసన్, "అతడు తన ఒంటిచొక్కాను విడిచి యిచ్చాడు" అనేది యోనాతాను యొక్క కార్యాన్ని వివరిస్తుంది. [18]యోనాతాను తనకు కలిగినవాటిలో కొన్నింటిని యిచ్చాడు, ఏమిలేని దావీదైతే తన్ను తానే అర్పించుకున్నాడు. [19]James Burton Coffman, *Commentary on First Samuel* (Abilene, Tex.: ACU Press, 1992), 215. [20]1 సమూ. 23:17; మొదలైనవి.

[21]1 సమూ. 18:5, 16, 30. [22]1 సమూ. 16:21. [23]1 సమూ. 18:30. [24]1 సమూ. 14:44తో పోల్చి చూడు. [25]దావీదు జరిగించింది ప్రతిదీ సౌలుకు అనుకూలంగానే సూచింపబడింది. [26]యోనాతాను ప్రశ్నలో, పలుకబడిని, గ్రహించగల ఆర్గ్యుమెంట్ ఉంది. కారణం లేకుండ సౌలు దావీదును చంపినట్లయితే, దేశమంతటిలో అశాంతి నెలకొంటుంది. ఎవడును తాను క్షేమంగా ఉన్నట్టు ఆలోచించుకొనడు. [27]ఒట్టుపెట్టుకొనడంలో సౌలు యథార్థంగా ఉన్నాడా అని కొందరు ప్రశ్నించారు. [28]"చెడు కాలాల్లో చావక బ్రదికియుండేదెలా" అనే తరువాత పాఠం చూడు. [29]"సౌలు కూడా సమూయేలు ఎదుట ప్రవచించెను" అని లేఖనమంటుంది (1 సమూ. 19:24). "ప్రవచించెను" అని ప్రతికూలంగా కూడా ఉపయోగించవచ్చు. ఆది భాషలో 1 సమూ. 18:10యందు ఉపయోగించబడిన పదము "వెర్రిగా మాట్లాడు" అని తర్జుమా చేయబడింది NASBలో: "ఇంటి మధ్యలో అతడు వెర్రిగా మాటలాడెను" నయోత్‌లో సౌలు ఇరువది నాల్గు గంటలకాలం "వస్త్రహీనుడుగా" పరుండినప్పుడు, సౌలు ఏమి చేసియుంటాడా అనే ప్రశ్న ఉంది. [30]సౌలుతో తాను ఏ పరిస్థితియందు నిలిచియున్నాడో తెలిసికొనడం అతని రెండవ ఉద్దేశమైయుండవచ్చు. తన ప్రాణం తీయాలనే దావీదుయొక్క ప్రయత్నాలు తాత్కాలికంగా అతని పిచ్చివలన జరిగియుండవచ్చు మరియు అవి నిజంగా సౌలుయొక్క తార్కికమైన వివేచనవలన కలిగింది కాదు. గత సమయాల్లో సౌలు అతని చంప ప్రయత్నించాడు. (పున్నమినాటి విందుకు దావీదు వస్తాడని సౌలు కనిపెట్టుకొనియున్నాడు [1 సమూ. 20:26, 27]. "తాత్కాలికమైన పిచ్చివలన దోషికాదనే నిర్ణయాన్ని అతడు రుజువుచేస్తాడు.")

[31]సంఖ్యా. 28:11–15. [32]1 సమూ. 20:25. [33]దావీదు జీవితాన్ని మనం చదువుతూ ఉండగా, అబద్ధాన్ని, నిజాయితీ లేకపోవడాన్ని మనం చూడబోతాం. దేవుడు అబద్ధాన్ని అంగీకరిస్తాడని దాని భావం కాదు. ఏమి జరిగిందో వాటిని దైవప్రేరేపితులైన లేఖకులు దాఖలు చేశారు. వారు చెప్పినవాటికి గుడ్డి అంగీకారాన్ని యివ్వలేదు. [34]"అతడు తన టెంపర్‌ను కోల్పోయినట్లయితే" అన్నట్టు NIV అంటుంది. సౌలు తప్పక దానిని జరిగించాడు. [35]"నా తండ్రితో ఉన్నట్టు దేవుడు నీతో ఉండును గాక" అని యోనాతాను అన్నాడు. తన పరిపాలన యొక్క ఆరంభ దినాల్లో దేవుడైన యెహోవా తన తండ్రితో ఎలా ఉన్నాడో దానిని యోనాతాను సూచించాడు. అతడుగా నిరాకరింపబడక ముందు సంగతది. [36]దురదృష్టవశాత్తు, దావీదు రాజయ్యేవరకు యోనాతాను లేకుండా పోయాడు. [37]తనకు శత్రువులుగా ఉండే అవకాశమున్న ప్రతివారిని చంపడం క్రొత్తగా రాజైనవారు చేసే పని సహజమే. [38]యోనాతాను తన "యింటివారిని" తన మనవిలో చేర్చాడు. అతని కుమారుని ఘనపరచడం ద్వారా దావీదు తరువాత నాతానుతో చేసిన వాగ్దానాన్ని జ్ఞాపకం చేసికొన్నాడు (2 సమూ. 9:7), మరణంనుండి అతని తప్పించాడు (2 సమూ. 21:7). [39]మత సంబంధమైన పాలుపొందకుండునట్లు ఆచార సంబంధమైన అపవిత్రత ఇశ్రాయేలీయులను యోగ్యతలేనివారినిగా చేసింది (లేవీ. 7:20, 21). [40]లేవీ. 15:16–23; ద్వితీయో. 23:10, 11.

[41]"యొక్క కుమారుడు" అనే హెబ్రీ నుడికారానికి "యొక్క స్వభావంలో పాలుగలవాడు" అని అర్థం. ఈ భావనకు అక్షరార్థం – "త్రోవ తప్పిన తిరుగుబాటుదారుడా" అని. ఇది దానికంటె అవమానకరమైనది "ఆడ కుక్కకు పిల్లా" అని దాన్ని పోల్చవచ్చు, గొప్పగా అవమానించడంలో అదియొకటి. [42]"నీవు స్నేహం చేసికొన్నావు" అని సెప్టుజంట్ అంది. "నీవు అతని పక్షముగా చేరావని" NIV అంది. [43]యోనాతాను జన్మించినప్పుడు అతని తల్లి మానము బయలుపరచినట్టే, "నీ తల్లి సిగ్గుపడితే నీకు జన్మ యిచ్చి ఉండేదా," దించివేయబడిన రాజు భార్యలు ఆ స్థానంలోనికి వచ్చిన రాజుకు భార్యలౌతారు గనుక ఇలా వ్యక్తపరచడం ఆ వాస్తవాన్ని సూచించవచ్చు (2 సమూ. 12:18 చూడు). [44]1 సమూ. 20:34 – యోనాతాను తినలేకపోయాడంటుంది. [45]ఎవడైనా చూస్తున్నట్టు రుజువు కన్పించినట్లయితే, దావీదు అపాయం చూడకుండునట్లు యోనాతాను తన సేవకునితో వెళ్లేవాడే. అప్పుడు మనం చూచిన దృశాలు మనకు కన్పించేవి కావు. [46]1 సమూ. 20:41లో దావీదు ముమ్మారు సాగిలపడినట్టు చెప్పబడింది. యోనాతాను రాజకుమారుడనే వ్యత్యాసాన్ని చూపడానికో (1 సమూ. 24:8 చూడు) లేక దేవునియందు తనకున్న మర్యాదనిబట్టికావచ్చు ("దేవుని చిత్తము సిద్ధించును గాక") – లేక

వాటిలోఆ రెండు ఉద్దేశాలు యిమిడియుండవచ్చు. [47]బుగ్గమీద యిచ్చే ముద్దు ఆ దినాల్లో గ్రీటింగుకు ప్రమాణం, లోకంలోని అనేక భాగాలలో అది యింకా ఉపయోగంలో ఉంది. [48]Frank Crane, *A Friend Like You* (Heartland Samplers, Inc., 1991), devotional calendar. [49]1 సమూ. 23:17; 27:1; మొదలైనవి గమనించు. తన ప్రాణం విషయమై జడిసినవాడై దావీదు పారిపోయినట్టు అనేక లేఖన భాగాలు సూచిస్తున్నాయి. ఇవ్వబడిన రెండు ఆదర్శమైనవి. [50]1 సమూ. 23:14.

[51]దావీదును తరిమినవారిలో యోనాతాను లేనందున, 20నుండి 23 అధ్యాయాల వరకు అతని గూర్చిన ప్రస్తావన లేదు. [52]నోబులోని యాజకులు దావీదుకు సహాయపడినందున సౌలు వారిని చంపించాడు. [53]KJV చూడు. [54]"నేను నీకు తరువాతవాడనైయుంటాను" అనేది విన్నపం కాదు, అది వాగ్దానం. రెండవ స్థానంతో యోనాతాను సంతృప్తుడైయుండి, ఏమి జరిగినా సరే దావీదుకు సహాయపడడంలో పని కలిగియుంటాననియు యోనాతాను అతనికి అభయమిచ్చాడు. దురదృష్టవశాత్తు, తన వాగ్దానం నిలుపుకొనడానికి యోనాతానుకు అవకాశం లేకుండా పోయింది. [55]1 సమూ. 24:16–20 చూడు. [56]ప్రసంగి 4:9–12లో ఉన్న యితరులనుండి మనం బలం పుంజుకుంటామని ప్రసంగి అన్నాడు. [57]అపొ. 10:24 చూడు. [58]2 సమూ. 13:3 గమనించు. [59]పురుష సంయోగాన్ని దేవుడు అగీకరిస్తాడని రుజువు చేయ కోరినవారు, దావీదు యోనాతానులు పురుష సంయోగ ప్రేమికులని ఈ లేఖనాన్ని "ఉపయోగించ" ప్రయత్నిస్తారు. కాని దావీదు మాత్రం స్వార్థ రహితమైన యోనాతాను ప్రేమయొక్క స్వభావాన్ని యిక్కడ సూచిస్తున్నాడు. [60]ట్రూత్ ఫర్ టుడే (మార్చి 1990) ఆంగ్ల పత్రికలో దీన్ని నేను "Badge of Discipleship" అనే పేరుతో ఉపయోగించాను. ఇక్కడ ఆ కథ సరిపోతుంది గనుక మరల ఉపయోగిస్తున్నా.

[61]సామెతలు 18:24; KJV; NKJVలను కూడా చూడు. ఈ లేఖన భాగంతో మూలంలో కష్టాలున్నాయి. నవీన తర్జుమాదారులు దీన్ని కొంత వ్యత్యాసంగా తర్జుమా చేస్తారు. లేఖనంలోని ఒక భాగంగా గాని లేదా పారంపర్యంగా గాని నిజమైన సామెతగా నేను దీనిని ఉపయోగించాను.